# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | శనివారం, జనవరి 3, 2026 | సంపుటి:11 | సంచిక : 255 | పేజీలు: 8 | వెల : రూ.5





## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు... ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!



**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

**అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి**

**కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**

సైబరాబాద్, నవతరం: సంక్రాంతి పండుగ సందరరేగా చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ ద ృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు.

### సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు ఇప్పటికే సీసీటీవీలను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.? ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.? బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.? ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, దినపత్రికలను అండ్ పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని గమనించి మీరు ఇంట్లో లేరనే విషయాన్ని దొంగలు గమనిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ? ఎ ని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకపోవడం మంచిది. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే

(మిగతా 2వ పేజీలో)



# లొంగిపోయిన దేవా, అత్యంత ప్రమాదకరం

హైదరాబాద్, నవతరం: మావోయిస్టు పార్టీలో అత్యంత కీలక నేతగా భావించే బరిసె దేవా (దేవన్న) తన అనుచరులతో కలిసి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోవడం పార్టీకి కోలుకోలేని దెబ్బగా పరిగణించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామానికి చెందిన దేవా, మావోయిస్టు అగ్రనేత హిడ్మాకు అత్యంత సన్నిహితుడు. హిడ్మా తర్వాత గెరిల్లా లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను, ముఖ్యంగా బెటాలియన్ 1 ను దేవానే నడిపించేవారు. దేవా వద్ద ఉన్న 12 మౌంటెడ్ లైట్ మెషిన్ గన్ వెపన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి హెలికాప్టర్లను సైతం కూల్చగల సామర్థ్యం ఉన్న అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలు.

టీమ్ లొంగుబాటు: దేవాతో పాటు మరో 15 మంది మిలిటరీ ఆపరేషన్ సభ్యులు కూడా లొంగిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ డీజీపీ నిర్వహించే ప్రెస్ మీట్‌లో దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

### మావోయిస్టు పార్టీ ప్రస్తుత పరిస్థితి

2025 నవంబర్‌లో కీలక నేత మాడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మరణించిన తర్వాత, ఇప్పుడు ఆయన వారసుడిగా భావించే దేవా కూడా లొంగిపోవడంతో దండకారణ్యంలో పార్టీ నాయకత్వం దాదాపు కుప్పకూలింది.

### పెరుగుతున్న లొంగుబాట్లు

కేవలం 2025 ఏడాదిలోనే సుమారు 500 మందికి పైగా మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఇటీవల కొందరు మావోయిస్టు నేతలు 'సాయుధ పోరాట విరమణ' దిశగా ఆలోచిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. 2026 జనవరి 1 నుంచి ఒక నెల పాటు 'హత్యాబంద్' (యుద్ధ విరామం) పాటించి, ప్రభుత్వం చర్చలకు వస్తే సిద్ధమని పార్టీలోని ఒక వర్గం ప్రతిపాదించినట్లు సమాచారం.

### లొంగుబాటుకు ప్రధాన కారణాలు

భద్రతా బలగాల ఒత్తిడి మరియు అడవుల్లో పెరిగిన పోలీసు క్యాంపులు. ?పార్టీ అగ్ర నాయకత్వంలో పెరుగుతున్న సైద్ధాంతిక విబేధాలు. ?వ ృద్ధాప్యం, అనారోగ్య సమస్యలు మరియు యువతలో తగ్గుతున్న ఆసక్తి. ?ప్రస్తుతం మావోయిస్టుల ఉనికి కేవలం కొన్ని మారుమూల అటవీ ప్రాంతాలకే పరిమితమైందని, దేవా లొంగుబాటుతో 'రెడ్ కారిడార్' దాదాపుగా అస్తమించే దిశగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. శుక్రవారం?మధ్యాహ్నం 12 గంటలకు డీజీపీ ఇచ్చే ప్రకటనలో దేవా లొంగుబాటు వెనుక ఉన్న మరిన్ని కీలక రహస్యాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.



## తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

**13 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**కృష్ణా-గోదావరి సమస్యలపై సమగ్ర అధ్యయనం**

**మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు**

**ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున సభ్యులు**

**కేంద్ర జలసంఘం చైర్మన్ సారథ్యం**

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న జల వివాదాలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీజలాలను న్యాయంగా, సమర్థవంతంగా పంచుకునే దిశగా ఆచరణాత్మక మార్గాలను సూచించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ కమిటీ ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలను సాంకేతిక కోణంలో సమగ్రంగా పరిశీలించనుంది. రాష్ట్ర విభజన తర్వాత పెండింగ్‌లో ఉన్న వివాదాలు, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగంపై వస్తున్న అభ్యంతరాలను అధ్యయనం చేసి కేంద్రానికి సూచనలు చేయనుంది. గతేడాది జూలై 16న

(మిగతా 2వ పేజీలో)





# గంధంగూడలో 12.17 ఎకరాలకు ఫెన్సింగ్

## రూ. 1200 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా




హైదరాబాద్, నవతరం: రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ గ్రామంలో 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 43 ఉన్న ఈ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఇదే సర్వే నంబరులో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో ఒక ఎకరాను విద్యుత్ సబ్ స్టేషన్‌కు, మరో 9 ఎకరాలను జీహెచ్ ఎంసీ చెత్తవేయడానికి ప్రభుత్వం గతంలో కేటాయించింది. ఈ కేటాయింపులు ఇలా ఉండగా.. మిగిలిన భూమి క్రమంగా కబ్జా అవుతోందని స్థానికుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫెన్సింగ్ వేసింది. ఇప్పటికే ఒక ఆలయం, మాస్కు నిర్మాణం అక్కడ జరిగింది. వాటిని కాపాడుతూనే ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి భవిష్యత్తులో కబ్జాలకు గురి కాకుండా హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.

# క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

**భవనాల బీఆర్ఎస్‌కు ప్రభుత్వం సిద్ధం**

**న్యాయ అడ్డంకులు తొలగించాక ప్రకటన: మంత్రి శ్రీధర్‌బాబు**

**రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి**



హైదరాబాద్, జనవరి 2: నగరంలో అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల సమస్యకు పరిష్కారంగా భవన క్రమబద్ధీకరణ పథకం (బీఆర్ఎస్)ను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీ చట్ట సవరణలపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందరరేగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. నగరంలో వేలాది కుటుంబాలు భవన క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నాయని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ సభ ద ృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు పొందుతూ నిర్మాణ అనుమతులు తీసుకోని భవనాలు హైదరాబాద్‌లో పెద్ద సంఖ్యలో ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రకటించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. అయితే ఈ పథకానికి సంబంధించి కొన్ని న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, వాటిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వివరించారు. చట్టపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగిన వెంటనే భవన క్రమబద్ధీకరణ పథకాన్ని అధికారికంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ విభజన అంశం కూడా సభలో చర్చకు వచ్చింది. కొత్తగా ఏర్పాటు చేయనున్న 300 వార్డులకు తగినంత సిబ్బందిని నియమించాలని అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిబ్బంది నియామకం పూర్తయ్యాకే జీహెచ్ఎంసీ విభజనపై ముందుకు వెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మామిడిపల్లిలో అమిటీ విశ్వవిద్యాలయం, భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖీ గ్రామంలో సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగానికి అనుబంధంగా రిహాబిలిటేషన్ విభాగంలో యూజీ, పీజీ, డాక్టరేట్ కోర్సులు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ విశ్వవిద్యాలయాల్లో 25 శాతం సీట్లను ప్రభుత్వం భర్తీ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని పలువురు సభ్యులు సభలో కోరారు. ఇదిలా ఉండగా, సభలో మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి అసంత ృప్తి వ్యక్తం చేశారు. కొందరికి ఎక్కువ సమయం ఇస్తూ, మిగతావారిని పక్కన పెడుతున్నారని వ్యాఖ్యానించారు. షేర్వాణీలు ధరించిన వారికి ప్రాధాన్యం ఇస్తే తాము కూడా షేర్వాణీలు వేసుకుని వస్తామని ఎద్దేవా చేశారు.

# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు


**శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం**

**ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా,**

**కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు**

**జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు**

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.





## గండిగూడలో రూ.1200 కోట్ల భూమికి కంచె.. కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు అధికారులు రంగంలోకి దిగారు. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, గండిగూడ గ్రామంలోని 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) తన అధీనంలోకి తీసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ధర సుమారు రూ.1200 కోట్లు ఉంటుందని అంచనా. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అక్రమ కబ్జాలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత, వెంటనే ఆ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని, హైడ్రా పరిరక్షణలో ఉందని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. మిగిలిన ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాపాడటమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. గండిగూడలోని సర్వే నంబర్ 43లో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఒక ఎకరాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, మరో తొమ్మిది ఎకరాలను చెత్త నిర్వహణ, ప్రాసెసింగ్ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి గతంలో కేటాయించారు. మిగిలిన 12 ఎకరాలకు పైగా భూమి క్రమంగా కబ్జాకు గురవుతుండటంతో స్థానికులు హైడ్రా పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. భూమి ప్రభుత్వానిదేనని ధ్రువీకరించుకున్న తర్వాత హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాలతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో, ఆ స్థలంలో అప్పటికే ఒక ఆలయం, ఒక మసీదు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాలను ఏమాత్రం తాకబోమని, వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి మిగతా ఖాళీ స్థలాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ రీజియన్‌లోని ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు హైడ్రా వర్గాలు తెలిపాయి.

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు... ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల హాల్ టిక్కెట్లను వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయడం ద్వారా వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే పరీక్షలకు ముందే గుర్తించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పరీక్షలకు 2 నెలల ముందే తల్లిదం డ్రులకు హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయనున్నట్లు వెల్లడించారు. చాలా మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థుల తల్లిదం డ్రులు హాల్ టిక్కెట్‌లో ముద్రించిన వివరాలను క్షుణ?ంగా పరిశీలించి ఏమైనా తప్పులుంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియజేయాలని ఇంటర్ బోర్డు సూచించింది. అలాగే హాల్ టిక్కెట్ నెంబర్, పరీక్ష కేంద్రం చిరునామా, ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్సై

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కొల్లూరు ఎస్సై రమేశ్**

**కేసులో పేరు తొలగించేందుకు రూ. 30,000 డిమాండ్**

**రెండో విడతగా రూ. 20,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్**

హైదరాబాద్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఓ సబ్–ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం. రమేశ్, ఓ కేసు నుంచి పేరు తొలగించేందుకు లంచం డిమాండ్ చేసి, శుక్రవారం అరెస్టయ్యాడు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు నుంచి తన పేరును తొలగించాలని ఓ వ్యక్తి ఎస్సై రమేశ్‌ను ఆశ్రయించాడు. ఇందుకుగానూ ఎస్సై రూ. 30,000 లంచం డిమాండ్ చేశాడు. ఒప్పందంలో భాగంగా, 2025 డిసెంబర్ 17న బాధితుడి నుంచి తొలి విడతగా రూ. 5,000 తీసుకున్నాడు. మిగిలిన రూ. 20,000 ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు, పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. శుక్రవారం కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోని తన ఛాంబర్‌లోనే బాధితుడి నుంచి ఎస్సై రమేశ్ రూ. 20,000 లంచం తీసుకుంటుండగా, అధికారులు వల పన్ని పట్టుకున్నారు. లంచం సొమ్మును అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన ఎస్సై రమేశ్‌ను హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఏసీబీ ఈ సందరరేగా పునరుద్ఘాటించింది. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు గానీ, వాట్సాప్ (9440446106) ద్వారా గానీ సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

దావోస్‌లో జనవరి 19 నుంచి 23 వరకు జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో పాల్గొనడానికి 17 లేదా 18న ఆయన బయలుదేరనున్నట్లు సమాచారం. దావోస్ సమావేశాల అనంతరం అమెరికా పర్యటన కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ముగించుకుని ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. ఫిబ్రవరి 3న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జిల్లాల పర్యటనకు వెళ్లే యోచనలో ఉన్నారు. గత రెండేళ్లలో సందర్శించని గ్రామీణ ప్రాంతాలపై ఈసారి ప్రత్యేక ద ృష్టి సారించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జిల్లాల టూర్‌కు సంబంధించిన షెడ్యూల్‌పై కసరత్తు కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితేనే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశం ఉండటంతో, మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం దాదాపు రూ.500 కోట్ల మేర కేంద్ర గ్రాంట్లు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించింది. ఇదే సమయంలో జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలన్న ప్రతిపాదనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మూడు కార్పొరేషన్లకు 300 వార్డులను సర్దుబాటు చేసిన అనంతరం ఓటర్ల జాబితాను ప్రకటించి, మే లేదా జూన్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.



## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో అమార్చండి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ / ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్ / మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి ద ృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. ?
సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక ద ృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర ఉంచుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.? ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే వివరాలు ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వఛ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి.

**- సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుంచి జారీ చేయనైనది.**

## తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర?యానికి అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర జలసంఘం చైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. కృష్ణా, గోదావరి నదుల యాజమాన్య బోర్డుల చైర్మన్లు సభ్యులుగా ఉంటారు. జాతీయ నీటి అభివ ృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్‌కూ కమిటీలో స్థానం కల్పించారు. కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ మెంబర్–సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖకు చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సలహాదారు, ఇంజనీర్–ఇన్–చీఫ్, చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు. తెలంగాణ నుంచి నీటిపారుదల, జలవనరుల శాఖల సలహాదారు, ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, ఇంజనీర్–ఇన్–చీఫ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కమిటీ ఏర్పాటైన తేదీ నుంచి మూడు నెలల్లోగా తన నివేదికను కేంద్రానికి సమర్పించాలని జలశక్తి శాఖ ఆదేశించింది. అవసరమైతే ఇతర సాంకేతిక నిపుణులను, సంస్థలను చర్చలకు ఆహ్వానించే అధికారం కూడా కమిటీకి ఇచ్చారు. సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకు అయ్యే ఖర్చులను సంబంధిత శాఖలే భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం, బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం నీటి పంపకాలు జరగాలని తెలంగాణ కోరుతుండగా, కొన్ని ప్రాజెక్టులపై ఏపీ ప్రతిపాదనలకు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న విభేదాలకు సమగ్ర పరిష్కారం చూపే దిశగా ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## సభలో ప్రధానిపై వ్యాఖ్యలు.. స్పీకర్ వైఖరి అభ్యంతరం

**ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్**

హైదరాబాద్, జనవరి 2: ప్రధాని నరేంద్ర మోదీపై శాసనసభలో చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, వాటిని సభలో అనుమతించడం, ఆ మాటలకు స్పీకర్ స్పందించిన తీరు మరింత బాధాకరమని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన స్పీకర్ నుంచి ఇలాంటి ప్రవర్తన రావడం దురద ృష్టకరమని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజల మద్దతును కోల్పోయిందని, ఇందుకు బాధ్యతలేని వ్యాఖ్యలే ప్రధాన కారణమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సభను వ్యక్తిగత దూషణలకు వేదికగా మార్చడం సరికాదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందని, అభివ ృద్ధి, భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష పెరిగిందని తెలిపారు. దీనిని తట్టుకోలేకే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాయని విమర్శించారు. ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు, గౌరవ ప్రధానికీ స్పష్టమైన క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సభా సంప్రదాయాలు కాపాడే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదని స్పష్టం చేశారు.

# పంఖా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్









పటాన్చెరు, నవతరం: హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షా దర్గా ఉర్సు సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్, నర్ర బస్తి, చైతన్య నగర్, రాఘవేంద్ర కాలనీ, మార్క్స్ నగర్ కాలనీల్లో నిర్వహించిన సంప్రదాయ పంఖా ఊరేగింపు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాద్రి ప ృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షా దర్గా ఉర్సు ఆధ్యాత్మిక విశిష్టతను గుర్తు చేస్తూ, సర్వమత సౌహార్దం, శాంతి, ఐక్యత సందేశాలను పంచారు. పంఖా ఊరేగింపు భక్తిశ్రద్ధలతో, ప్రజల విస్త ృత పాల్గొనడంతో అత్యంత వైభవంగా జరిగింది. సమాజంలో సోదరభావం మరింత బలపడాలని, ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువస్తాయని మాద్రి ప ృథ్వీరాజ్ పేర్కొన్నారు.

## జిన్నారంలో 6న ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కి ముఖ్యఅతిథిగా సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆహ్వానించారు



జిన్నారం మున్సిపాలిటీ నవతరం :- జిన్నారం మున్సిపల్ పరిధిలో ఈ నెల 6వ తేదీన శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు మందసంతోష రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఏ. కృష? తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

హైదరాబాద్, నవతరం: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయ వర్మ, ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్ పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

- నవతరం, హైదరాబాద్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొట్టమొదటి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ నాయకులు గుమస్తా మధుసూదన్.

- నవతరం, కుత్బుల్లాపూర్




## జాగృతి బాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

హైదరాబాద్, నవతరం: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, కామా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరం లోని జాగృతి ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, సంస్థాగతంగా బలోపేతం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర జాగృతి నాయకులు బాబురావు, చీమల రమేశ్, చదలవాడ విషు?మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమా. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.అర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు పోటోలను సొంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటిక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# నర్సారెడ్డి భూపతిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, నవతరం: మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వారి అభిమానులు. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో ప్రజలకు ఉపయోగదాయకమైన సంక్షేమ కార్యక్రమాలు, విద్యారంగంలో సాంకేతికత, ఉద్యోగాలలో మరిన్ని అవకాశాలు, పట్టణాభివ ృద్ధిని వేగవంతం చేయటం, ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడపబోతుందని దీనికి అందరి సహాయ సహకారాలు ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి. కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్, శివ గౌడ్, జక్కుల మల్లేష్, కాల్వ గణేష్, బొట్ల విజయ్ కుమార్, సమీర్ ఖాన్, భరత్ గౌడ్, విజయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, జలీల్ ఖాన్, రాధాక ృష?, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, సాయి, అరుణ్ రెడ్డి, పూర?చందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, కావాలి నవీన్, రాజశేఖర్ రెడ్డి, శ్రీను గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.





















# పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





హైదరాబాద్, నవతరం: కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ 2 లోని రింగ్ రోడ్డులో నిర్వహించిన చింతల్ పద్మశాలి సంఘం ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా రూపొందించిన పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమోంటోలు, నియామక పత్రాలను అందజేశారు. అనంతరం, ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనమంతా సంఘ జీవులం. అందరూ ఐకమత్యంతో ఉండి ముందుకు సాగినపుడే అభివ ృద్ధి సాధ్యమన్నారు. పద్మశాలి సంఘం సామాజిక, సాంస్క ృతిక, విద్యా రంగాల్లో ఎంతో చైతన్యవంతమైన సంఘమని, చదువు పట్ల శ్రద్ధ ఉండి చదువుకోలేని పిల్లలకు, అనాధ పిల్లలను చేరదీసి వారిని విద్యలో ప్రోత్సహించినట్లయితే సంఘానికి మంచి పేరు వస్తుందన్నారు. పద్మశాలి సంఘం అభివ ృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం చింతల్ పద్మశాలి సంఘం చీఫ్ ప్రెసిడెంట్ పి. సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గారు సత్యనారాయణ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇసుక అక్రమ రవాణా

## దొరికిపోయిన నేపథ్యంలో పరార్

## - దమ్మపేట ఎస్సై ఫోన్ నెంబరు లారీ డ్రైవర్ ఇచ్చి ఇది అతనిదే అని చెప్పడం విశేషం





నవతరం,అశ్వరావుపేట : దమ్మపేట మండలం, చీపురుగూడెం గ్రామ శివారులో భారత్ బెంజ్ బండి పై 26 టన్నుల గోదావరి ఇసుకను రవాణా చేస్తున్న కొందరి వ్యక్తులు. వారిని కొంతమంది విలేకరులు ఈ ఇసుకను ఎక్కడి నుంచి వస్తుంది అని ప్రశ్నించగా ఇది ఆంధ్రా నుంచి వస్తుంది అన్నారు. ఇంతలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి సమాచారం ఇస్తుండగా, వెంటనే ఆ ఇసుకను అన్లోడ్ చేసే ప్రయత్నం చేశారు. లారీ డ్రైవర్ వెంటనే అక్రమంగా తరలిస్తున్న ఇసుకను చీపురుగూడెం గ్రామ శివారులో అన్లోడ్ చేసి భారత్ బెంజ్ వెహికల్తో సహా పరారయ్యాడు. ఇంతలో పూర్తి సమాచారం అందుకున్న దమపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి వెళ్లింది. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఈ ఇసుక స్మగ్లర్ దమ్మపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాయి కిషోర్ రెడ్డి పేరు వాడడం విశేషం. ఆయన ఫోన్ నెంబర్ లేదు అంటే నేనే ఇస్తాను అని లారీ డ్రైవర్ స్వయంగా చెప్పడం, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నెంబర్ ఇవ్వడం గమనార్హం.

## బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్ 272 పరిధిలోని గాంధీ బొమ్మ సమీపంలో బిఆర్ఎస్ శ్రేణుల పోలీస్ స్టేషన్ రద్దు చెసి అమీన్ పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో చేర్చడాన్ని కండిస్తూ నిరసన ధర్నా





బొల్లారం మున్సిపాలిటీ నవతరం :- . బొల్లారం పోలీస్ స్టేషన్ ను ఎత్తివేసి అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విలీనం చేయడానికి నిరసిస్తూ శుక్రవారం బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి జిన్నారం జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.40 ఏళ్లకు పైబడిన చరిత్ర ఉన్న బొల్లారం పోలీస్ స్టేషన్ తొలగించడం అన్యాయం. స్థానికంగా 25 వరకు కాల నీలు 70 వేల జనాభా, 350 పరిశ్రమలు ఉన్న బొల్లారానికి ప్రభుత్వం నిర?యంతో రక్షణ లే కుండా పోయింది. పోలీస్ స్టేషన్కు సంబంధించిన ప్రతి విషయానికి ప్రస్తుతం అమీన్పూర్ కు పరుగులు తీయాల్సిన పరిస్థితిని కల్పించారు. స్థానికంగా 80 శాతానికి పైగా వలస కుటుం బాలే ఉంటాయి. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉండడం వల్ల వారికి పోలీసుల రక్షణ కరువు అవుతుంది. సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఐడిఏ బొల్లారంలో పోలీస్ స్టేషన్ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని బిఆర్ఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి,బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి. వేణుపాల్ రెడ్డి, టీ.సాయి కిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, సతీష్, శ్రీకాంత్ యాదవ్, పార్టీ



సీనియర్ నాయకులు బి. జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రత్నం, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్య పై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్ చెరువు నియోజకవర్గ నవతరం:- జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్య పై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ టి యు డబ్ల్యూ జే హెచ్ 143 చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పోరాటం చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వివరించారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని వివరించారు. . ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై శాసనసభలో చర్చించి ప్రభుత్వానికి తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ..



జర్నలిస్టల అక్రిడేషన్ కార్డులపై కోత విధిస్తూ జారీ అయిన జీవో 252 ను సవరించి, జర్నలిస్టలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్,మన్నె కుమార్, ప్రేమ్ కుమార్,మదన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ కాలేజీ బస్సు బోల్తా... పలువురికి గాయాలు





అశ్వాపురం / బూర్గంపహాడ్, నవతరం: ఇంజినీరింగ్ కాలేజీ బస్సు అదుపతప్పి బోల్తాపడిన ఘటన బూర్గంపాడు మండల పరిధిలోని క ృష?సాగర్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు బూర్గంపాడు మండలం క ృష?సాగర్ అటవీ ప్రాంతానికి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన కారణంగా ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ దురెటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 60 మంది ఉన్నట్లుగా తెలుస్తోంది. విద్యార్థులను చూసి ప్రత్యక్ష సాక్షులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ఆ దారిలో వెళ్తున్న ప్రయాణికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను అత్యవసర వాహనాల్లో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లుగా తెలుస్తుంది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో ఆసుపత్రికి పరుగులు తీశారు. తమ పిల్లలు క్షేమంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. విద్యాసంస్థల బస్సులు వరుస ప్రమాదాలకు గురికావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## నరసన్న పేట నియోజకవర్గంలోని సుసారాంలో పలువురు పెద్దలను కలుసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ, మాధురి

నవతరం: నరసన్న పేట:నేడు నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం సుసరాంగ్రామం లో పెద్దలు మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణ్ గారిని, అలాగే మాజీ ఎంపీపీ మరియుమాజీఏఎంసి చైర్మన్దుంపలభాస్కరరావు గారిని సుసరాం సర్పంచ్సభ్యులు దుంపల ఆనంద్గారినిగౌరవప్రధంగా గౌరవఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురిగారు కలుసు కోవడం జరిగింది ఈ సందరరేగా గౌరవ పెద్దలందరూదువ్వాడను ఆత్మీయత గా ఆప్యాయతలు పంచుతూ తన రాజకీయ జీవితంలో రాజీలేని పోరాటాలు చేసి చైతన్యవంతమైన పాత్రను గత రెండు దశాబ్దాలుగా జిల్లాలో పాలక, ప్రతిపక్ష పాత్రలను పోషించిన ప్రజల పక్షనాయకుడిగాఅభి వరి?ంచారు. ఈ నేపద్యంలో పెద్దలను కలవడం ఎంతో ఆనందంగా ఉందని వాడు తెలియజేశారు.

## ఎన్ఎంఆర్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన గుండ్ల మహేందర్ రెడ్డి



బొల్లారం మున్సిపాలిటీ నవతరం :- మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు.శు క్రవారం బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి చిట్కూల్ గ్రామంలోని మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



## బొల్లారం పోలీస్ స్టేషన్ తరలింపు ఆపాలి

### డీజీపీకి ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి వినతి

బొల్లారం మున్సిపాలిటీ నవతరం – బొల్లారం పోలీస్ స్టేషన్‌ను అమీన్‌పూర్‌కు తరలించే ప్రతిపాదనను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి గారు మరియు బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీ ఆనంద్ క ృష్ణారెడ్డి గారు ఈరోజు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గారికి వినతి పత్రం సమర్పించారు. బొల్లారం ప్రాంత ప్రజల భద్రత మరియు సౌలభ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత పోలీస్ స్టేషన్‌ను బొల్లారంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. పోలీస్ స్టేషన్‌ను అమీన్‌పూర్‌కు తరలించడం వలన స్థానిక ప్రజలకు, ముఖ్యంగా వ ృద్ధులు మరియు మహిళలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఇది శాంతిభద్రతల పర్యవేక్షణకు కూడా ఆటంకం కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజల ఆందోళనలను పరిగణలోకి తీసుకుని, పోలీస్ స్టేషన్ తరలింపు నిర?యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, బొల్లారంలోనే పోలీస్ సేవలు యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు డీజీపీని కోరారు. డీజీపీ గారు మాట్లాడుతూ యధావిధిగా కొనసాగిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. డిజిపి ని కలిసిన వారిలో టి రవీందర్ రెడ్డి భరత్ చారి గారు శ్రీకాంత్ గారు యశ్వంత్ గారు అఖిల్ ఉన్నారు



## గుమ్మడిదల మున్సిపాలిటీ ఎలక్షన్2026 డ్రాఫ్ట్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ రిలీజ్ చేయడం జరిగింది

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం:- గుమ్మడిదల మీడియా మిత్రులకు తెలియజేయునది ఏమనగా మున్సిపల్ ఎలక్షన్స్ 2026 నకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ను మున్సిపల్ కార్యాలయం గుమ్మడిదల యందు 22 వార్డు లకు సంబందించి డిస్ప్లే చేయడం జరిగింది . ఏమైనా అభ్యంతరాలు ఉన్నటైతే తేదీ 4-1-2026 వరకు రాతపూర్వకంగా తెలియచేయగలరు.కావున ఇట్టి విషయం తామరందరికీ తెలియపరచమైనది. కోరుతున్న గుమ్మడిదల మున్సిపాలిటీ కమిషనర్ దశరథ్ మున్సిపాలిటీ సిబ్బందితో కూడా పెట్ట విషయాలు జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు

# నటరత్నకు భారతరత్న ఇవ్వరేమి..! అత్యున్నత పురస్కారం

మొదలైన ఈరోజున నా ప్రత్యేక వ్యాసం..)
నవతరం:విజయనగరం
ఎవరి కంటే తీసిపోయారు ఆయన..నటుడిగా పరిపూరు?డు..
రాజకీయవేత్తగా సంచలనం..
వ్యక్తిగా మహానుభావుడు..!
ఇంతకంటే ఏం అర్హతలు కావాలి..ఎన్నో రంగాలలో ఎందరినో మించి ఎన్నెన్నో సాధించిన ఒక విశిష్ట వ్యక్తి
నందమూరి తారక రామారావు.కొన్ని రంగాల్లో ఆయన రాణించిన తీరు నభూతో నభవిష్యతి..
ఒక్క తెలుగుజాతి మాత్రమే గాక యావత్ భారత సమాజం ఎప్పటికీ మరిచిపోలేని
శిఖరసమానుడు ఆయన..
అలాంటి మహనీయునికి అత్యున్నత పురస్కారం ఇచ్చి గౌరవించడం
భరతజాతి ధర్మం..
ఇవ్వకపోవడంలో
మరేంటో మర్మం..!మరో విషయం..
చలనచిత్ర సీమలో ఎన్టీఆర్ ఒక మేరు నగం..
ఆయన పోషించినన్ని వైవిధ్యభరితమైన పాత్రలు ప్రపంచంలో ఇంకే నటుడూ పోషించలేదంటే అది ఎంత మాత్రం అతిశయోక్తి కాబోదు..ఇక్కడ ఎన్టీఆర్ నటవైశిష్ట్యం...ఆయన రాజకీయ ప్రస్థానం..వ్యక్తిత్వ ఔన్నత్యం..వీటి గురించి రాస్తే ఒక మహాగ్రంధమే అవుతుంది.నిజానికి
అదే భారతరత్నతో సమానమైనది.
ఇప్పుడు అంశం
ఆ మహానటుడికి..
మహోన్నత వ్యక్తికి..
గొప్ప రాజకీయవేత్తకి
భారతరత్న ఎందుకు ఇవ్వలేదని..!?ఇక్కడే మరో మాట..
అంతటి నందమూరికి పద్మశ్రీ
మినహా మరో బిరుదు లేదంటే అదెంత ఘోరమో కదా..పద్మభూషణ్..
పద్మవిభూషణ్..
ఇవి గాక దాదాసాహెబ్
ఫాల్కే వంటి
పురస్కారాలకు
ఆ విశిష్ట వ్యక్తి పేరు
ఆయన జీవించి ఉన్నప్పుడు గాని..మరణించిన తర్వాత గాని పరిశీలనకు రాలేదంటే వెనక రాజకీయాలే నడిచాయో..ఈర్ష్యాద్వేషాలే చోటు చేసుకున్నాయో..
ఇంకేమి కారణాలు దాగి ఉన్నాయో..వీలైనంత మేర
విశ్లేషిద్దాం.!ఎన్టీఆర్..తెలుగు వారి గుండె చప్పుడు..
తెలుగు జాతి
ఆత్మగౌరవ ప్రతీక...



తెలుగుజాతి గొప్పదనాన్ని నటుడిగా..రాజకీయ నాయకుడిగా దేశానికి...
ప్రపంచానికి చాటి చెప్పిన మహావ్యక్తి.. అంతే కాదు..
ఈ రోజున కేంద్రప్రభుత్వాలైనా గాని.. రాష్ట్రాలలో కాని అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలకు ఆయనే బీజాలు వేశారు.రాజకీయాల్లోకి వస్తూనే నందమూరి తారక రామారావు ప్రకటించిన..
అధికారంలోకి రాగానే అమలు చేసిన కిలో రెండ్రూపాయల బియ్యం
ఈ రోజున ఎన్నో రూపాంతరాలు చెంది కోట్లాది ఇళ్ళల్లో సంతోషం నింపింది.అలాగే బడుగు బలహీన వర్గాల సొంతింటి కల నెరవెరడానికి
కూడా ఆయనే ప్రధాన కారకుడు.అలాంటి
ఓ ఘనచరిత్ర కలిగిన నాయకుడికి ఉన్నత పురస్కారం రాకపోవడం తెలుగు జాతికి అవమానం.ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రంలోని పెద్దలకు గల చిన్న చూపునకు పరాకాష్ట మాత్రమే గాక ఒక రకంగా తెలుగు వారి ఘోర వైఫల్యం అని కూడా చెప్పవచ్చు.
బాబు మారాలి
ఎన్టీఆర్ కు భారతరత్న రాకపోవడం పూర్తిగా చంద్రబాబు నాయుడు వైఫల్యం..నిజం..!
భుజాలు తడుముకున్నా..
బుకాయింపులకు తెగబడినా ఇది కాదనలేని సత్యం.
కాదని అంటే తమ నాయకుడికి
భారతరత్న వచ్చేలా చంద్రబాబు చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలు ఏంటో త్రికరణశుద్ధిగా చెప్పమనండి.
ఇప్పుడంటే సీన్ మారింది కాని ఒకనాడు కేంద్రంలో చంద్రబాబు ఏం చెబితే అదే జరిగిన కాలం.కలాంను నేనే ప్రెసిడెంట్ చేశా..వాజపేయి ప్రధాని కావడానికి
నేనే మూలకారణం..
ఇలా పదేపదే డంబాలకు పోయే బాబు నిజానికి
తన పార్టీ మూలస్తంభం.. తమందరి తలరాతల విధాత..ముఖ్యంగా..
పరిస్థితులు..జరిగిన విధానం ఏదైతే గాని తాను ముఖ్యమంత్రి..జాతీయ స్థాయి నాయకుడు కావడానికి కారణమైన వ్యక్తికి భారతరత్న వంటి గొప్ప పురస్కారం వచ్చేలా చేసి ఉంటే ఎంత బాగుణు?. ఆయన అడిగి ఉంటే ఆనాడు వాజపేయి..ఇప్పుడు
మోడీ కాదనే వారా..కారణాలు ఏవైనా గాని బాబు అందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు..
ప్రయత్నించడం లేదు కూడా..
ప్రయత్నించి ఉంటే ఖచ్చితంగా వచ్చేది.రాలేదు గనక చెయ్యలేదని
భావించాల్సిందే.ఈ విషయంలో ఎన్టీఆర్ కుటుంబం కూడా అవసరమైనంత స్థాయిలో స్పందించలేదు.బాబుపై ఒత్తిడి తెచ్చిన దాఖలాలు లేవు.
ఇటు తెలుగుదేశం పార్టీ నాయకులు గాని..
అటు రామారావు కుటుంబం గాని ఎంతసేపూ చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునేందుకే తాపత్రయ పడ్డారు గాని సొంత లాభం కొంత మానుకునిలి
పెద్దాయన రుణం తీర్చుకునే ఆలోచన లేకపాయె..
రామారావుకు అవార్డు వస్తే
అది ఆయన సతీమణి హెూదాలో లక్ష్మీపార్వతి అందుకుంటారనే దుగ్ధతో
చంద్రబాబుతో సహా ఎన్టీఆర్ కుటుంబసభ్యులు
భారతరత్న విషయంలో మిన్నకుండిపోతున్నారనే అపప్రద ఉంది.
ఇది దురద ృష్టకరం.నిజానికి
ఎన్టీఆర్ కుటుంబసభ్యులు
ఆయనకు అవార్డు వచ్చేలా క ృషి చేసి ఉంటే
ఒకనాడు తమ దేవుడికి చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం చేసుకున్నట్టు
అయ్యేది కూడా..రామారావు ఇంత గొప్పవారు..నాన్న గారు మహానుభావుడు అని మాటలు చెబితే సరిపోతుందా..ఆయన రుణం తీరిపోతుందా..
చెప్పండి..!1923 మే 28కి ఆయన నూరో సంవత్సరం పూర్తి చేసుకున్నారు. ఆయనకు భారతరత్న పురస్కారం అప్పుడే ప్రకటించి ఉండే బాగుండేది..
అయితే కేంద్రం ఆ పని తనంత తానుగా చేసే పరిస్థితి లేదు. రాష్ట్రం నుంచి ప్రయత్నాలు జరగలేదు.ఏదో కంటి తుడుపు అన్నట్టురామారావు బొమ్మతో నాణెం ముద్రించారు..అది సరిపోతుందా ఆయనఖ్యాతిని
తూచడానికి.రాష్ట్రంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న
ప్రభుత్వమే నయం..
నందమూరి తారకరామారావు అనే వ్యక్తిని తన ప్రత్యర్థి పార్టీ వ్యవస్థాపకుడుగా గాక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా గౌరవించి గతంలో
ఎవరూ చెయ్యని విధంగా ఎన్టీఆర్ పేరు జిల్లాకి పెట్టింది.తెలుగుదేశం ప్రభుత్వం అది కూడా చెయ్యలేదు. ఎన్టీఆర్ ఉభయ రాష్ట్రాల
ఉమ్మడి ఆస్తి ..
ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి సొత్తు..
తెలుగు జాతి
విశిష్ట ప్రతినిధి..
అలాంటి వ్యక్తికి భారతరత్న పురస్కారం ఇవ్వాలనే డిమాండుతో
ఒక మహెూద్యమమే సాగాలి.
సమాచార వ్యవస్థ ఇంత విస్త ృతంగా ఉన్న ప్రస్తుత రోజుల్లో తెలుగు వారి కోరికని సంబంధిత పెద్దల ద ృష్టికి తీసుకు వెళ్ళడం సులువైన పనే..తెలుగువారందరూ మూకుమ్మడిగా..
అందుబాటులో ఉండే ప్రతి వేదికపై నుంచీ స్పందించాలి.
స్టేటస్..వాట్సాప్..ట్విట్టర్..
ఫేస్ బుక్..పత్రికలు..
టివిలు..వినతిపత్రాలు..
ఇలా అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో తమ కోరికని ప్రభుత్వాల ద ృష్టికి తీసుకువెళ్లాలి. ఇక ముఖ్యంగా తెలుగు సినిమా పెద్దలు
తమ ఇంటి పెద్దకు భారతరత్న వచ్చేలా ప్రత్యేకంగా నడుం బిగించాలి.
మన ఆలోచన ప్రధాని..సంబంధిత కేంద్ర మంత్రుల ద ృష్టికి వెళ్ళాలి.
కలిసి నినదిద్దాం..
కలగలిపి సాధిద్దాం..
మన ఎన్టీఆర్..
మన ఆత్మగౌరవం..
మన ఆస్తి..
భారతరత్న కావాలి..
అదే లక్ష్యం..
అదే సంకల్పం..
అదే ధ్యేయం.

**ఎలిసెట్టి సురేష్ కుమార్, జర్నలిస్ట్**
**9948546286**
**7995666286**
**విజయనగరం**
**-నవతరం విజయనగరం...**

# అక్రిడిటేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం

## : రెండు కార్డుల విధానం సరికాదు
## : బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టయుడబ్ల్యూజే ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా యూనియన్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి ద ృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీసినట్లవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయమై అసెంబ్లీలో చర్చిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి



యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, తదితరులు ఉన్నారు.



## నేడు మాజీ మంత్రి వర్యులు ధర్మాన ప్రసాదరావు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పలాస వైఎస్ఆర్సిపి ప్రముఖులు

నవతరం: పలాస:మాజీ మంత్రివర్యులు వైయస్సార్ పార్టీ నాయకులు ధర్మాన ప్రసాద్ గారికి పలాస నియోజకవర్గం భిన్నల మదనాపురం వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పలాస కాశిబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు గారు మరియు మాజీ ఎంపీటీసీ మరడ భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు గోర్ల వేణు అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ గారు మందస మండలం నాయకులు మార్పు మన్మధ రావు గారు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ జుత్తు నీలకంఠం గారు రైతు నాయకులు వల్లభ వైకుంఠ రావు మందస మండలం వైయస్సార్ పార్టీ మాజీ అధ్యక్షులు కుర్ర గౌడ్ సిద్దూరు పంచాయతీమాజీ ప్రెసిడెంట్ బొంగిరమణ మార్పు మధుసూదన్ రావు వల్లభ హరిక ృష? గున్న నారాయణ రావు మాజీ సర్పంచ్ బాడ లావణ్య గారు వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు డబ్బేరునాగభూషణం పైడిబాలప్రభాకర్రావుఇతర పెద్దలు పాల్గొనడం జరిగింది.

## "ఎర్ర సింధూరం యాడబాయ తల్లి" నాటకంలో "పాపారాయుడు పాత్రలో "

# ప్రేక్షకుల్ని అలరించిన పోలయ్య కవి కూకట్లపల్లి





హైదరాబాద్ : చిక్కడపల్లి శ్రీ త్యాగరాజ గాన సభలో నిన్న గురువారం జనవరి 1 వ తేదీనమహర్షి వాల్మీకి సంస్థ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ .వి.డి రాజగోపాల్ పుట్టిన రోజు సందరరేగా వారు వ్రాసిన "ఎర్ర సింధూరం యాడబాయ తల్లి" నాటకాన్ని ప్రదర్శించారు... ఇందులో ఒక ప్రధానమైన "పాపారాయుడు పాత్రలో " ప్రముఖ కవి పోలయ్య కూకట్లపల్లి అందమైన గెటప్ తో చక్కని హావభావాలతో...ఆకట్టుకునే డైలాగ్ లతో అదుతేంగా నటించి ప్రేక్షకులను అలరించారు...మరో ప్రముఖమైన భూపతిరాయుడి పాత్రలో సాధనాల వేంకట నాయుడు...చెన్నమ్మ పాత్రలో సురభి ప్రియాంక జీవించారు ఇంకా ఇతరత్రా పాత్రల్లో అందరూ తమ నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు... శరత్ చంద్ర సందరోచితమైన సంగీతం అందించారు... ప్రతి ఒక్కరూ నాటకం విజయవంతం కావడానికి ప్రాణం పెట్టారు సభకు అతిరథ మహారథులు హాజరై నాటకాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా వీక్షించి ఆనందించారు... చక్కని సినిమా గీతాలకు చలాకి స్టెప్పులతో రాధా గోపి, పాతపాటలకు సుకుమారమైన అభినయంతో మద్దిలేటి చెన్నమ్మ కనువిందు చేశారు ప్రేక్షకుల ప్రశంసలు పొందారు చెన్నమ్మ అభినందన సభలో సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రదర్శించిన దుర్యోధన శ్రీక ృష? పాత్రధారులు చక్కని గెటప్ లతో కనువిందు చేశారు వారి పద్యాలతో హావభావాలతో హాలు దద్దరిల్లింది... డా. వి.డి రాజగోపాల్ అందరినీ స్పెషల్ గిఫ్ట్ బ్యాక్ లతో సత్కరించారు... అలాగే ఆరంభంలో అరవా రవీంద్రబాబు నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనంలో కవితాగానం చేసిన కవులను నటులను శాలువాలతో అందమైన మెమొంటోలతో ఘనంగా సన్మానించారు ఈ సందరరేగా పాపారాయుడు పాత్రకు న్యాయం చేసిన పోలయ్య కూకట్లపల్లిని డా. వి.డి రాజగోపాల్ కళారత్న డా బిక్కిక ృష? సినీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు ఘనంగా సన్మానించారు...పోలయ్య కవి మాట్లాడుతూ గురుదేవులు కళారత్న డా. బిక్కి క ృష? తనలోని కవిని గుర్తిస్తే డా. విడి రాజగోపాల్ తనలోని నటున్ని గుర్తించారని ఇంతగా ప్రోత్సహించిన వారికి నా క ృతజ్ఞతలు అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా ఈ సభకు విశిష్ట అతిథులుగా ఎం నరసింహప్ప..కళారత్న డా.బిక్కీక ృష? డా.జల్ది విద్యాధర్ డా.నాళేశ్వరం శంకరం రవిశంకర్..రేలంగి నరసింహారావు...రాము విజయలక్ష్మి పండిట్...ఏ.ఎల్ క ృషా?రెడ్డి... డా. రాధా కుసుమ...ప్రయోక్త ఆశాలత... మోచర్ల డా.శాంతిశ్రీ తదితరులు హాజరయ్యారు నాలుగు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది ఆహుతులందరు రాజగోపాల్ గారికి పుట్టినరోజు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఆశిస్సులు అందించారు చక్కని విందుభోజనంతో సభ దిగ్విజయంగా ముగిసింది అందరికీ మరిచిపోలేని ఒక తీపి జ్ఞాపకంగా.



## కుల వృత్తులను గౌరవించడం మన సాంప్రదాయం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి టోల్ ప్లాజా సమీపంలో లాండ్రీ షాప్ ప్రారంభం

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం:- కుల వ ృత్తులను గౌరవించడం మన సంప్రదాయమని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని టోల్ ప్లాజా సమీపంలో భాస్కర్ ఏర్పాటు చేసిన లాండ్రీ షాపును తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్‌తో కలిసి గోవర్ధన్ రెడ్డి శు క్రవారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. సాంప్రదాయ కుల వ ృత్తుల్లో స్వయం ఉపాధి సాధించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువకులను ఇలాంటి వ ృత్తుల వైపు ప్రోత్సహిస్తే స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, సంజీవరెడ్డి, మొగులయ్య, హుస్సేన్, రామక ృష? రమేష్, వినోద్ పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవరెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

## వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.





# ఓ ఆటగాడి కథ

విజయ రామరాజు టైటిల్ రోల్‌లో రూపొందిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వంలో శ్రీని గుబ్బల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 29న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా యాంథమ్‌ని విడుదల చేశారు. చిత్ర సంగీతదర్శకుడు విఘ్నేష్ భాస్కరన్ స్వరపరచిన ఈపాటకు విక్రాంత్ రుద్ర సాహిత్యం అందించారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్‌పాయ్ ఆలపించారు. విజయ రామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి సంబంధించిన విజువల్స్ ఈపాటలో కనిపిస్తాయి. ఓ కబడ్డీ ప్లేయర్ నిజ జీవిత కథతో ఈ చిత్రాన్ని రూపొందించారు. "ఎమోషనల్ కథాంశంతో రూపొందించిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందనే నమ్మకం ఉంది" అని దర్శక%-%నిర్మాతలు పేర్కొన్నారు.







# ఆ హీరోయిన్‌ని దారుణంగా విమర్శించిన మృణాల్.. కౌంటర్ ఇచ్చిన బిపాసా

తెలుగు ప్రేక్షకుల మదిలో సీతా మహాలక్ష్మిగా నిలిచిన మృణాల్ ఠాకూర్, ఇటీవల సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతో హాట్ టాపిక్ అవుతున్నారు. అక్కినేని సుమంత్‌తో పెళ్లి అంటూ వచ్చిన గాసిప్స్‌కి, ధనుష్‌తో డేటింగ్ అంటూ బాలీవుడ్‌లో చక్కర్లు కొట్టిన వార్తలకు క్లారిటీ వచ్చినట్లు కనిపించినా%ొ% తాజాగా ఆమె పాత వీడియో ఒకటి వెలుగులోకి వచ్చి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. "బిపాసా కంటే నేనే అందంగా ఉంటాను" అంటూ చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మృణాల్ టీవీ సీరియల్స్‌లో నటిస్తూ కెరీర్ ప్రారంభించిన కాలంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై కాస్త ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఎవరైనా కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటే%ొ% బిపాసాను చేసుకోండి! నేను బిపాసా కంటే బెటర్‌గా ఉంటాను. ఆడవాళ్లు తనలా నాజుగ్గా ఉండాలని.. బిపాషా మాదిరి కండలు తిరిగిన వారిలా ఉండకూడదని.. ఆమెను చూస్తే మగవారిలా అనిపిస్తుందని మృణాల్ కామెంట్ చేసింది. ఇప్పుడు ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇది చాలా పాతదే అయినా ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఈ వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో బిపాసా బసు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ మోటివేషనల్ కోట్ షేర్ చేశారు. బలమైన స్త్రీలు ఒకరికొకరు మద్దతుగా నిలబడాలి. మహిళలు బలంగా కనిపించడం తప్పు కాదు. శారీరక, మానసిక బలం కోసం కండలు అవసరం. పాతకాలపు ఆలోచనలు మార్చండి అనే కొటేషన్ పెట్టింది. నెటిజన్ల అభిప్రాయం ప్రకారం, ఇది మృణాల్ వ్యాఖ్యలకు కౌంటర్ లా ఉందని భావిస్తున్నారు. బిపాసా, ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోతో కలిసి ఉన్న వీడియోను కూడా అదే సమయంలో షేర్ చేయడం గమనార్హం. ఇది చూసిన కొంతమంది అభిమానులు.. "తన స్థాయిని చూపించేందుకే ఈ వీడియో పెట్టిందా?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఈ విషయంపై ట్రోల్ నడుస్తున్న క్రమంలో మృణాల్ స్పందించింది. 19 ఏళ్ల వయస్సులో సిల్లీ విషయాల గురించి మాట్లాడాను. అప్పుడు అవి ఎంత బాధిస్తాయో తెలియదు. మెచ్యూరిటీ లేదు. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. ఒకరిని బాధించడం, ఒకరిని ఇబ్బంది పెట్టాలనేది నా ఇంటెన్షన్ కాదు. ఫ్రెండ్స్‌తో చిట్ చాట్ విషయంలో కాస్త హద్దులు దాటి ఇలా జరిగింది. క్షమించండి అని మృణాల్ పేర్కొంది.

# మిడిల్ క్లాస్ కుర్రాడు



అమర్‌దీప్, సైలీ జంటగా నటించిన చిత్రం 'సుమతీ శతకం'. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో ఎమ్ఎమ్ నాయుడు దర్శకత్వంలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా నుంచి అమర్ దీప్ ఫస్ట్‌లుక్‌పోస్టర్ విడుదల చేశారు. "ఈ చిత్రంలో ఓ మిడిల్ క్లాస్ కుర్రాడిలా అమర్‌దీప్ కనిపిస్తారు. దసరాకి ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలనే లక్ష్యంతో ఉన్నాం" అని చిత్రబృందం పేర్కొంది.



# గ్యాంగ్‌స్టర్ ప్రేయసి

షాహిద్ కపూర్ హీరోగా విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ గ్యాంగ్‌స్టర్ మూవీ రానున్న సంగతి తెలిసిందే. 1990 నేపథ్యంలో ముంబై మాఫియా నేపథ్యంలో సాగే ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనేప్రారంభం కానుంది. అయితే ఈ సినిమాలో మాఫియాతో పాటుగా ప్రేమ సన్నివేశాలు కూడా చాలా కీ౯ంగా ఉండబోతున్నాయని బాలీవుడ్ సమాచారం. ఇందుకు తగ్గట్లుగా విశాల్ భరద్వాజ్ నటీనటుల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాలోని హీరోయిన్స్ పాత్రల కోసం త్రిప్తి దిమ్రి, దిశా పటానీలను ఎంపిక చేసుకున్నారట మేకర్స్. షాహిద్ కపూర్, త్రిప్తి దిమ్రి జోడీగా నటించనున్నారని బాలీవుడ్ సమాచారం. అంతేకాదు... ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో విక్రాంత్ మెస్సే, రణ్‌దీప్ హుడా, నానా పటేకర్, అవినాష్ తివారి నటించనున్నారని సమాచారం. షాహిద్ కపూర్, విక్రాంత్ మెస్సే, రణ్‌దీప్ హుడా వంటి పాపులర్ హీరోలు ఈ సినిమాలో భాగం కావడంతో ఈ మూవీపై అంచనాలు ఏర్పడుతున్నాయి.

# అడవుల్లో సాహసం



సాహసం చేయడానికి సై అంటూ కథానాయిక సంయుక్త అడవి బాట పట్టారు. దట్టమైన అడవుల్లో ఆమె ట్రెక్కింగ్‌కి వెళ్లారు. అందులోనూ వర్షం కురుస్తుండగా ధైర్యంగా ఈ సాహస యాత్ర చేశారు సంయుక్త. ఈ సాహస యాత్రకి సంబంధించిన ఫొటోలను అభిమానుల కోసం తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారామె. "దట్టమైన పచ్చని అడవిలో ప్రకృతి ఒడిలో ట్రెక్కింగ్ అంటే సాహసమే. పైగా వర్షం కురుస్తుండగా ట్రెక్కింగ్‌కి వెళ్లడం ఎంతో మధురానుభూతి. ఈ ట్రెక్కింగ్‌లో ఎన్నో చెప్పలేనన్ని సంతోషాలు, థ్రిల్‌కి గురిచేసే అంశాలున్నాయి. ఇలాంటి గొప్ప అనుభవాలు మీకు ఎదురయ్యాయా?" అంటూ రాసుకొచ్చారు సంయుక్త. ఇక ఆమె నటిస్తున్న తాజా సినిమాల విషయానికొస్తే... తెలుగులో 'అఖండ 2, స్వయంభు, నారీ నారీ నడుమ మురారి, విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నటిస్తున్నారు. అలాగే హిందీ, తమిళ, మలయాళ సినిమాలు చేస్తున్నారు.

# థ్రిల్లర్ జానర్‌కి సై?

'నిన్ను కోరి' (2017), 'మజిలీ' (2019), 'ఖుషి' (2023) వంటి ప్రేమకథా చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు శివ నిర్వాణ కాస్త రూట్ మార్చి ఓ థ్రిల్లర్ కథను సిద్ధం చేసుకున్నారు. ఇటీవల ఈ స్టోరీని హీరో రవితేజకు వినిపించగా ఆయన ఈ సినిమా చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారట. ఈ థ్రిల్లర్ జానర్ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. అయితే ప్రస్తుతం రవితేజ చేతిలో కిశోర్ తిరుమల దర్శకత్వంలోని 'అనార్కలి' (వర్కింగ్ టైటిల్), భాను భోగవరపు డైరెక్షన్‌లోని 'మాస్ జాతర' సినిమాలు ఉన్నాయి. ఈ రెండు సినిమాల చిత్రీకరణలు పూర్తయిన తర్వాత శివ నిర్వాణతో చేయాల్సిన సినిమాపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com